తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

- జిల్లా వ్యాప్తంగా కొనసాగిన తల్లిపాల వారోత్సవాలు

మెట్‌పల్లి: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణికి సీమంతం చేస్తున్న అధికారులు, మహిళలు

మెట్‌పల్లి/జగిత్యాల(మల్యాల)/కోరుట్ల/కోరుట్ల రూరల్/జగిత్యాల రూరల్/సారంగాపూర్/ధర్మపురి రూరల్/ మల్లాపూర్/మేడిపల్లి/కొడిమ్యాల/ ఇబ్రహీంపట్నం/రాయికల్/కథలాపూర్/ జగిత్యాల అర్బన్, ఆగస్టు 3: జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు. కాగా, మెట్‌పల్లి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభారాణి, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని సినారే కళా భవనంలో లయన్స్ క్లబ్ కోటి నవదుర్గా మహిళా సంఘం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, క్లబ్ ప్రతినిధులు పోతని శ్రీలత, అల్లాడి శోభ, ఆడెపు కమల, డాక్టర్ స్వాతి అనూప్‌రావు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం టీఆర్‌నగర్, పొరండ్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జుంబర్తి లావణ్య, సాధికారత కేంద్రం నిర్వాహకురాలు గౌతమి, సఖీ నిర్వాహకురాలు శారద, అంగన్‌వాడీ టీచర్లు శారద, వనిత, వసంత, రజిత, ఆశ కార్యకర్తలు మంజుల, జయ, లలిత, ఆయాలు పద్మ, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం అర్పల్లి, బీర్‌పూర్ మండలం మంగెళ, తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ అధికారులు తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు. ధర్మపురి మండలం దొంతాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి వాణిశ్రీ, పల్లె దవాఖాన వైద్యురాలు దివ్య తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట, వాల్గొండలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, జుమున, పద్మావతి, షఫియా, వకుల, ఏఎన్ఎం కోమల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం మాచాపూర్, కొండాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు దొడ్డి రాజేశ్వరి, భాగ్య, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలోని అంగన్‌వాడీ కేంద్రం-7లో అంగన్‌వాడీ టీచర్ కట్ల అనసూర్య, ఆయా రజిత తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కోమటికొండాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో కృపాకర్, హెచ్ఎస్ మనోరమ, ఏఎన్ఎం భవాని, అంగన్‌వాడీ టీచర్లు త్రివేణి, పద్మావతి, నీలిమ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలం చింతకుంట, బొమ్మెన, పెగ్గెర్ల, సిరికొండ, భూషణరావుపేట గ్రామాల్లో వైద్యాధికారి సింధూజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఏఎన్ఎం గంగనర్సు, అంగన్‌వాడీ టీచర్లు చిప్ప అమృత, యశోద, శారద, ఈశ్వరి, జల, అమృత, సునంద, సువర్ణ, ప్రతిభ, సుమలత, ఆశ కార్యకర్తలు, రాయికల్ మండలం రామాజీపేటలో కార్యదర్శి మహేశ్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం జలజ, ఆశ కార్యకర్తలు మమత, లత, లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు జమున, రమాదేవి, భాగ్యలక్ష్మి, నిషిత, మహిళా సంఘాల సీఏలు కవిత, రఫియా, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పవిత్ర, అంగన్‌వాడీ టీచర్లు వసంత, మణెమ్మ, ధర్మవతి, గంగ, ఏఎన్ఎం షభానా పాల్గొన్నారు. కోరుట్ల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల పట్టణంలోని 36 వార్డుల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ మధుకుమార్, సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు సంధ్య, జ్యోత్స్న, సౌజన్య, గాయత్రి, సంధ్యారాణి, సుజాత, భగవద్గీత, అరుణకుమారి, పవిత్ర, ఏఎన్ఎం సునంద పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాతా శిశు జిల్లా అధికారి జైపాల్ రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సంబురాలు

మెట్‌పల్లి/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/మల్లాపూర్/మేడిపల్లి/వెల్గటూర్, ఆగస్టు 3: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మెట్‌పల్లి పట్టణంలోని మోచీ సంఘం ఆధ్వర్యంలో శనివారం సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భూమయ్య, నాయకులు నారాయణ, రాము, సాయిచంద్, అంజయ్య, రాజేశ్వర్, శ్రీనివాస్, సంజీవ్, శ్యాం తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ మాదిగ సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామాల్లో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు మాదిగ సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ పాలెపు నీల, నాయకులు చిట్యాల రాజారాం, పాలెపు గంగనర్సయ్య, శంకర్ పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం చిట్టాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మాట్ల బుచ్చయ్య, మండలాధ్యక్షుడు ఎర్ర మారుతి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ సాయికుమార్, నాయకులు దామోదర్, రవీందర్, కాశీరాం, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం కొండాపూర్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ట చిత్రపటానికి సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, నాయకులు డప్పు ప్రేమ్‌సాగర్, చిట్యాల రాజేశ్, మునుగూరి హన్మంతు, శంకర్, రాగుట్ల హరీశ్, బొల్లె రాజయ్య, బొల్లారపు దీపక్, చిట్యాల గౌతమ్, బాపురపు వసంత్, ముస్కెం జలందర్, ముస్కెం కృష్ణ, నీలం గంగాధర్ పాల్గొన్నారు. వెల్గటూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కుశనపల్లి రవి, సునీల్, లక్ష్మణ్, గాజుల బానేశ్, మల్లేశ్, ఎనగందుల రవి, శశి, శ్రీకాంత్, రవి, రాజేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. నాయకులు బండారి నరేశ్, దుమాల గంగారాం, సురుగు శ్రీనివాస్, కొత్తూరి స్వామి, బర్ల లింగయ్య, స్వామి, మాంకాళి గంగరాజు, గుండు రాజుకుమార్, నేరెళ్ల మహేశ్, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, చిలువేరి నారాయణ, గడ్డం జీవన్‌రెడ్డి, పులి వెంకటేశంగౌడ్, గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: ఆత్మకూర్‌లో అంబేద్కర్, జగ్జీవన్‌రాం, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మాదిగ సంఘం సభ్యులు

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

- ఎస్పీ అశోక్‌కుమార్
- జగిత్యాల పట్టణంలో సీసీ కెమెరాలు ప్రారంభం

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 3: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని కూడళ్లలో డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాపుల ఓనర్స్, స్థానిక వ్యాపారుల సహకారంతో రూ. 5 లక్షల విలువైన 64 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కాగా, టవర్ సర్కిల్ వద్ద శనివారం సీసీ కెమెరాలను ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటితో పాటు వ్యాపార కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన వైద్యులు, మెడికల్ షాపుల యజమానులు, వ్యాపారులను ఎస్పీ సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐలు, వైద్యులు, వ్యాపారులు, మెడికల్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

'స్వచ్ఛదనం-పచ్చదనం'పై అవగాహన

కోరుట్ల, ఆగస్టు 3: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం విజయవంతంపై మున్సిపల్ కమిషనర్ తిరుపతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా షెడ్యూల్ ప్రకారం రోజువారీ కార్యక్రమాల సరళిపై వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. ఇక్కడ ఆయా శాఖల సిబ్బంది ఉన్నారు.

మెట్‌పల్లి, ఆగస్టు 3: మెట్‌పల్లి మున్సిపల్ సమావేశ హాల్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై ఆర్పీలు, మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, డీఈఈ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ సిబ్బంది ముజీబ్, శివ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, ఆగస్టు 3: పట్టణంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కోరారు. ఆయన మాట్లాడుతూ, సోమవారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్, ఆగస్టు 3: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో లచ్చాలు సూచించారు. మండలంలోని రంగపేట, బీర్‌పూర్ మండలం తుంగూర్, తదితర గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించి, ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. తుంగూర్‌లో వైద్య శిబిరాన్ని ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, ఆగస్టు 3: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీవో నీరజ సూచించారు. దమ్మన్నపేట గ్రామంలో శనివారం ఆమె ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి రమ్య, ఏఎన్ఎం శ్రీలత, ఆశ కార్యకర్త లక్ష్మి, సీఏ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగదు, నిత్యావసర సరుకుల అందజేత

పెగడపల్లి, ఆగస్టు 3: ఐతుపల్లి గ్రామానికి చెందిన మంత్రి నాగరాజు ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా, శనివారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి రూ.10 వేలు అందజేయగా, మండల కాంగ్రెస్ నాయకులు బియ్యం, నిత్యావసర సరుకులు, కొంత నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర రాములుగౌడ్, వొరుగల శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, కడారి తిరుపతి, తడగొండ రాజు, మూల రాంరెడ్డి, గంగాధర్, నిశ్చిత్‌రెడ్డి, సురేశ్, మల్లయ్య, కుమార్, సతీశ్, రాకేశ్, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మల్లాపూర్, ఆగస్టు 3: మండల కేంద్రానికి చెందిన ద్యావతి పబ్బ మారుతి ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి మెట్‌పల్లి డివిజన్ పోతురాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ. 10 వేల నగదు అందజేశారు. అధ్యక్షుడు జలంధర్, ఉపాధ్యక్షుడు ప్రకాశ్, కోశాధికారి సురేశ్‌రాజు, సలహాదారు మునీందర్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌కు ఘన వీడ్కోలు

జగిత్యాల అర్బన్, ఆగస్టు 3: జగిత్యాల సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసిన కిషన్ నాయక్ భీమదేవరపల్లికి బదిలీ అయ్యారు. కాగా, శనివారం ఆయనను జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు గుట్టు రమేశ్, శంకర్‌రావు, పుప్పాల అశోక్, మోహన్‌రావు, డిండిగాల శ్రీనివాస్, ప్రవీణ్, జనార్దన్, బోగ శ్రీనివాస్, రాజశేఖర్, రవి, వినీల్, రిజ్వాన్, ఇమ్రాన్, శంకర్, ముజాఫర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాలమహానాడు నాయకుల ధర్నా

మేడిపల్లి, ఆగస్టు 3: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా శనివారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై మేడిపల్లి, భీమారం మండలాల మాల మహానాడు నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఎస్ఐ శ్యామ్‌రాజ్ వచ్చి సముదాయించడంతో ధర్నా విరమించారు. అనంతరం మాలమహానాడు నాయకులు ర్యాలీగా తహసీల్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, కొండ్ర గంగాధర్, ఉరుమడ్ల లక్ష్మణ్, బక్కూరి నరేశ్, బన్నా రాజేందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మల్లాపూర్, ఆగస్టు 3: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి వాహిని సూచించారు. రాఘవపేట గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారి ఇండ్లకు వెళ్లి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇక్కడ సీహెచ్‌వో రాంమోహన్, సిబ్బంది విక్రమ్, విజయ, రేఖ, ఆశ పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా మదన్‌మోహన్

కథలాపూర్, ఆగస్టు 3: మండల ప్రత్యేకాధికారిగా అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్‌ను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

వృద్ధుల ఫిర్యాదులపై విచారణ

జగిత్యాల, ఆగస్టు 3: తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మధుసూదన్‌కు పలువురు వృద్ధులు ఫిర్యాదు చేశారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఏవో తఫాజుల్ హుస్సేన్ విచారణ చేపట్టారు. సీనియర్ సిటీజన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, ఎఫ్ఆర్వో కొండయ్య, సిబ్బంది నర్మద, తదితరులున్నారు.

మేడిపల్లిలో డీఎంహెచ్‌వో పర్యటన

మేడిపల్లి, ఆగస్టు 3: మండల కేంద్రంలో శనివారం డీఎంహెచ్‌వో డాక్టర్ సమీయొద్దీన్ పర్యటించారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వారి ఇండ్లకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే, గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మిట్టపల్లి రమ, సూపర్‌వైజర్ పద్మలత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డగా ప్రభుత్వ పాఠశాల

కొడిమ్యాల, ఆగస్టు 3: మండలంలోని గౌరాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ మందుబాబులకు అడ్డగా మారింది. శనివారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు వరండాలో బీరు సీసాలు, చికెన్, మటన్ సూప్, ముక్కలు దర్శనమిచ్చాయి. సీసాలు పగులగొట్టి ఎక్కడికక్కడ పడేశారు. పాఠశాల గదికి ఉన్న తాళం పగులగొట్టే ప్రయత్నం చేశారు. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశంను వివరణ కోరగా గ్రామ పెద్ద మనుషులకు చెప్పినట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో మరోసారి ఇలాంటివి జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేయనునట్లు చెప్పారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

సారంగాపూర్, ఆగస్టు 3: మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ పాఠశాలలో బాత్‌రూంలలో రన్నింగ్ వాటర్ పైపులను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టడంతో నీటి సౌకర్యం నిలిచిపోయింది. పాఠశాల పూర్వ విద్యార్థులు శనివారం బాత్‌రూంలకు పైపులు, ట్యాబ్ బిగించడానికి తమవంతుగా రూ. 5వేలు ఉపాధ్యాయులకు అందజేశారు. పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

జర్నలిస్టుల నిరసన దీక్ష

జగిత్యాల, ఆగస్టు 3: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు శనివారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. దీక్షకు సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లెల్ల బాలకృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, రంగు గోపాల్, సీపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, సుధాకర్, కిశోర్ సింగ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దోమల గంగారాం, సతీశ్ తదితరులు సంఘీభావం తెలిపారు. మొదటి రోజు దీక్షను భారత సురక్ష సమితి నాయకులు ఏసీఎస్ రాజు, కాశీనాథం, పుప్పాల సత్యనారాయణ, పోచమల్లు, గంగారం తదితరులు విరమింపజేశారు. దీక్షలో మోరపల్లి ప్రదీప్ కుమార్, సిరిసిల్ల శ్రీనివాస్, రంగారావు, టీవీ సూర్యం, కొత్తురి మహేశ్‌కుమార్, మదన్, ఆనంద్, మధుసూదన్, బండ స్వామి, బానుక శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, సంపూర్ణాచారి, జహీర్, మల్లారెడ్డి, లక్ష్మణ్, రాజేశ్, హరికృష్ణ, నరేశ్, ఆదిల్, అంజయ్య, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

జగిత్యాల, ఆగస్టు 3: అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. శనివారం ఆయన ఖమ్మం సమీకృత కలెక్టరేట్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి ఇదివరకే స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా, ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా భూముల రెగ్యులరైజ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, డీపీవో రఘు వరన్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఆనంద్‌కుమార్

కోరుట్ల రూరల్, ఆగస్టు 3: మండలంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆయన మండలంలోని ప్రత్యేకాధికారులతో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ కిషన్, ఏవో నాగమణి, ఏఈవో గంగుల నరేశం, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాస్, ఎంపీవో కృపాకర్, ఏపీఎం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

10న ఎమ్మార్పీఎస్ విజయోత్సవ కృతజ్ఞత సభ

మేడిపల్లి, ఆగస్టు 3: మండల కేంద్రంలో ఈనెల 10న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ విజయోత్సవ కృతజ్ఞత సభకు మేడిపల్లి, భీమారం మండలాల్లో మాదిగ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీఎస్ మండలాధ్యక్షుడు బంగారు దీపక్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, మాజీ ఉపసర్పంచ్ నూతి పల్లి శంకర్, నాయకులు ఎర్రాల రాజేశ్, శంకర్, చెప్పాల రాజేశ్, నరేశ్, నితీశ్, లక్ష్మీనర్సయ్య, అన్వేష్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

తాగు నీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల అర్బన్, ఆగస్టు 3: పట్టణంలో పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. దరూర్ క్యాంపులోని వాటర్ ట్యాంకు ఫిల్టర్ బెడ్‌ను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఈనెల 5 నుంచి నిర్వహించే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ అనిల్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతుడికి అభినందన

కోరుట్ల, ఆగస్టు 3: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ (మిషన్ భగీరథ) ఫలితాల్లో ప్రతిభ చూపి కొలువు సాధించిన పైడిమడుగుకు చెందిన రాజశేఖర్‌ను జిల్లా పెరుక సంఘం యూత్ నాయకులు సన్మానించారు. ఇక్కడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు మహేశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

'ధరణి' సమస్యలను పరిష్కరించాలి

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్

జగిత్యాల, ఆగస్టు 3: ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ, ల్యాండ్ రెవెన్యూ అండ